బాధిత కుటుంబానికి పరామర్శ

భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ చల్లా , ఎమ్మెల్యే విజయుడు

అయిజ, నవంబర్ 20 : అయిజ మండల కేంద్రానికి చెందిన కాంట్రాక్టర్ జహీర్ బుధవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఆయన ఇంటికి చేరుకొని భౌతికకాయానికి నివాళులరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవన్న, రంగారెడ్డి, నర్సింహా రెడ్డి కుర్వపల్లయ్య, మల్లికార్జున్‌రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు

గోదాంలను దహనం చేసిన దోషులను గుర్తించాలి

కాలిపోయిన గోదాంలను పరిశీలిస్తున్న యుగంధర్‌గౌడ్

పెబ్బేరు, నవంబర్ 20 : ఎని మిది నెలల కిందట పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములు దహనమైన ఘటనలో దోషులను గుర్తించాలని రాష్ట్ర బీసీ పాలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గోదాంలను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. గోదాములు ప్రమాదవశాత్తు కాలి పోయినట్లు అధికారులు చెబుతున్నారని, కానీ దీని వెనుక కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. పోలీసులు మీన మేషాలు లెక్కపెడుతూ దోషులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. గోదాములోని గన్నీ బ్యాగులను మాయం చేశారని, ఈ సందర్భంగా రూ. 15కోట్లు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వీవీగౌడ్, సితార వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టోల్ వసూళ్లను రద్దు చేయాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తిమ్మాపురం గ్రామస్తులు

ఇటిక్యాల, నవంబర్ 20 : బీచుపల్లి పుణ్య క్షేత్రంలో పుష్కర ఘాట్‌వద్ద నిబంధనలకు విరుద్ధంగా తెర తీసిన టోల్ వసూల్‌ను రద్దు చేయాలని తిమ్మాపురం గ్రామస్తులు బుధవారం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు బీచుపల్లి క్షేత్రంలో ఆర్చిగేట్, అలాగే పుష్కరఘాట్ వద్ద రెండు చోట్లా టోల్ వసూళ్లు చేయడం దారుణమన్నారు. ముఖ్యంగా పుష్కర ఘాట్‌కు వచ్చే వాహనాలకు గ్రామ పంచాయతీవారు నిర్వహించిన టెండర్‌లో కారుకు రూ.30 , బస్‌కు రూ.50 టోల్ వసూలు చేయాలని నిబంధనలు విధించగా.. టెండర్ దక్కించుకొన్న వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతం కారుకు రూ.50, అలాగే బస్‌కు రూ.100 టోల్ వసూలు చేస్తూ దోపిడీకి తెరలేపాడన్నారు.

ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని క్షేత్రంలో ఒకే టోల్ వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణ నాయుడు, తిమ్మన్న నాయుడు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గోపాల్‌పేట, నవంబర్ 20 : మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కోర మెళి లక్ష్మయ్య (60) ప్రమాదవశాత్తు చింత చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న రూ. 5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి అందజేసిన రూ. 5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, నాయకులు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, ఓంకార్, బాలు, రాజు కాంగ్రెస్ నాయకులు సత్యశీలా డ్డి, శివన్న, నాగశేషి, వెంకటేశ్, శేఖర్, బాలయ్య, రమేశ్, శాంతయ్య, రాములు, శ్రీరాములు, పుల్లయ్య ఉన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, నవంబర్ 20 : మండలంలోని దొడ్ల గుట్టపల్లి గ్రామానికి చెందిన మనెమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన వీరపాగ మశన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోన్నూరు శ్రీనివాస్ రెడ్డి, కొరపాటి జానకీరాములు, కొమ్ము చెన్నయ్య, పానుగంటి సురేశ్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్‌ల తనిఖీ

కేటీదొడ్డిలోని సీఎస్‌సీ సెంటర్‌లో తనిఖీ చేస్తున్న శ్రీకాంత్

కేటీదొడ్డి, నవంబర్ 20 : కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు ప్రజలకు అందు బాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా సీఎస్‌సీ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ సూచించారు. మండలకేంద్రంతోపాటు నందిన్నె, గువ్వలదిన్నె, చింతలకుంట గ్రామాల్లో నిర్వహిస్తున్న సీఎస్‌సీ సెంటర్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఎస్‌సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ శేఖర్, నిర్వాహకుడు రవి బాబు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ సురభి

పెబ్బేరు, నవంబర్ 20 : ధాన్యం కొను గోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్ల, శ్రీరంగాపురం మండలంలోని శ్రీరంగాపురం, నాగరాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ముందుగా ఆయన రైతులు, అక్కడి సిబ్బందితో కొను గోళ్లే వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులకు నీడ కోసం టెంట్లు వేయాలని, ఫ్లెక్సీలు కట్టాలని, ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన తర్వాతే తూకం వేయాలని ఆదేశించారు. కొను గోళ్లు పూర్తయ్యాక రైతులకు వేగంగా నగదు చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయన శ్రీరంగాపురంలోని అల్ హాజీ, పెబ్బేరులోని సప్తగిరి రైసు మిల్లును సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి, ధాన్యం దింపుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్ని వాకబు చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్, తాసీల్దార్ లక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి జరిమానా

పాన్‌గల్, నవంబర్ 20 : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన రవి మద్యం తాగి బైక్ నడుపుతుండగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా మద్యం తాగినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. అంతేకాకుండా రవి పోలీసులతో దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసి జిల్లాకేంద్రంలోని జడ్జి ఎదుట హాజరుపర్చగా అతడికి రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

జైలు శిక్ష , జరిమానా

అమరచింత, నవంబర్ 20: మద్యం తాగి వాహనాన్ని నడిపిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ఆత్మకూర్ మున్సిప్ కోర్టులో హాజరు పర్చగా జడ్జి జానకి ఒకరికి మూడురోజులు జైలుశిక్ష , మరొకరికి జరిమానా విధించినట్లుగా ఎస్సై సురేశ్ తెలిపారు. బుధవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మస్తీపూర్ క్రాస్ రోడ్డులో వాహనాలను తనిఖీ చేస్తుండగా మండలంలోని క్రిష్ణంపల్లికి చెందిన సంజీవులు, కొంక నోనిపల్లి గ్రామానికి చెందిన అగ్రి మద్యం తాగి వాహనం నడుపుతుండగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా మద్యం తాగినట్లు గుర్తించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. అలాగే మండలంలోని మస్తీపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కోవాలని గ్రామస్తులకు అవగా హన కల్పించినట్లుగా ఎస్సై తెలిపారు.

కల్తీ మద్యం పట్టివేత

- నలుగురిపై కేసు నమోదు, వాహనం సీజ్
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ గణపతిరెడ్డి

పట్టుబడిన మద్యంతో ఎక్సైజ్ శాఖ అధికారులు

గద్వాల అర్బన్, నవంబర్ 20 : కల్తీ మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ గణప తిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయ్‌భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అయిజపట్టణంలో వాహన తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో కర్ణాటక నుంచి వస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 6లీటర్ల కల్తీ మద్యం ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. కల్తీ మద్యాన్ని సరఫరా చేస్తున్న ముఠా సభ్యులు బోయ రవినాయుడు, ఈడిగ పెద్ద ఉరుకుందు, బోయ భీమేశ్, ఈడిగ చిన్న ఉరుకుందులపై కేసు నమోదు చేయగా అందులో ఈడిగ చిన్న ఉరుకుందును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మిగతా ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరందరు గట్టు మండలం పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారిగి గుర్తించామన్నారు. అనంతరం కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు వెంకటేశ్, వీరేశలింగం ఉన్నారు.

లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

అలంపూర్ చౌరస్తా నవంబర్ 20 : వేగంగా నడపడంతో లార్రీ బోల్తా పడి డ్రైవర్‌కు గాయా లైన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం హైదరాబాద్‌లోని పటాన్ చెర్వులో లారీలో మైదా పిండి లోడ్ చేసుకొని ప్రొద్దుటూరుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఉండవల్లి స్టేజీ జాతీయ రహదారిపై రాగానే డ్రైవర్ తలారి చిన్న పుల్లయ్యకు కాళ్లు, చేతులు లాగుతున్నాయని చెబుతూ లారీ కంట్రోల్ చేయలేక పోవడంతో లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తలకు గాయం కావడంతో కర్నూల్ దవా ఖానకు తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌కు గుండెపోటు వచ్చిందని లారీలో ఉన్న క్లీనర్ సలీం తెలిపినట్లు స్థానికులు తెలిపారు.

చలో లగచర్లకు పయనం

వనపర్తి టౌన్, నవంబర్ 20 : హలో గిరిజన- చలో లగచర్ల కార్యక్రమానికి వనపర్తి గిరిజన నాయకులు వనపర్తి జిల్లా కేంద్రం నుంచి బుధవారం తరలివెళ్లారు. గిరిజనులపై దాడులకు వ్యతిరేకంగా చలో లగచర్ల కార్యక్రమాన్ని చేపట్టారని అందుకు వనపర్తి నుంచి భారీగా తరలివెళ్లినట్లు గిరిజన నాయకులు చెప్పారు. తరలివెళ్లిన వారిలో గిరిజన నాయకులు చంద్రశేఖర్, జాత్రు నాయక్, రాజు, ధర్మ, గోపాల్, సుధాకర్, కృష్ణ, నారాయణ, గోవింద్, భీమా, రఫి, జయరాం, మాంగ్యా, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 20 : నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీఈ సయ్యద్ మాక్బుల్ తెలిపారు. 132 కేవీ ఎస్ఎస్ అలంపూర్ టౌన్, అలంపూర్ చౌరస్తా, శాంతినగర్ 1 ఫీడర్లపై చెట్టు కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం కలుగుతుందని అన్నారు. చెట్టు కొమ్మలు తొలగించడం, ఒరిగిన విద్యుత్ స్తంభాలు సరిచేయడం, ఇంటర్ పోల్స్ వేస్తారని తెలిపారు. అందువల్ల అలంపూర్ సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు 33/11కేవీ సబ్‌స్టేషన్లు భీమవరం, అలంపూర్ చౌరస్తా, రామపురం, చాగాపురం, పెద్దతాండ్రపాడు గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఇన్‌చార్జి కమిషనర్‌గా రాజయ్య

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 20 : అలంపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం రాజయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో రెగ్యులర్ కమిషనర్ సరస్వతి బదిలీపై హైదరాబాద్‌లో బడంగ్‌పేట్ మున్సిపల్‌కు వెళ్లగా ఆమె స్థానంలో రాజయ్య బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 20 : రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రావూస్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవగాహనారాహిత్యమన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం ప్రధాన కారణమని చెప్పారు. కొందరు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమన్నారు. నెంబర్ ప్లేట్లపై అసభ్యకర మైన రాతలు రాయడం చేస్తున్నారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబంధిత కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వాహనాలపై ప్రెస్, పోలీస్ పేరిట పోలీస్ స్టిక్కర్ పెట్టుకున్న వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినులు ప్రేమ పేరుతో మోసపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం లాంటివి ఎక్కువ య్యాయని ఎక్కువ సమయం సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవదని సూచించారు. అవగాహన కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్, ట్రాఫిక్ ఏఎస్సై నిరంజన్, సురేందర్, కళాశాల ప్రిన్సిపాల్ రాంకుమార్, అధ్యాపకులు ఉన్నారు.

జిల్లా డీసీఆర్బీ డీఎస్పీగా ఉమా మహేశ్వర్

వనపర్తి టౌన్, నవంబర్ 20 : వనపర్తి జిల్లా డీసీఆర్బీ డీఎస్పీగా ఉమా మహేశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమా మహేశ్వర్ జగిత్యాల జిల్లా మెట్టుపల్లి డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు.

విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

విద్యార్థులకు ప్రశంసాపత్రం, మెమెంటోలు అందజేస్తున్న అదనపు కలెక్టర్

గద్వాల, నవంబర్ 20 : విద్యార్థులు పఠనాసక్తి పెంపొందించుకోవడంతో మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీపీవో శ్యాంసుందర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాల యాల బలోపేతానికి గ్రామపంచాయతీ నుంచి వచ్చే సెస్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యే వేళా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో వారు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. చదువుతోపాటు విద్యార్థులు సంస్కారం నేర్చుకోవాలన్నారు. సంస్కారం లేని విద్య వ్యర్థమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు, గ్రంథాలయ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

పెబ్బేరు దవాఖానను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

- డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

పెబ్బేరు, నవంబర్ 20 : ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో శ్రీనివాసులు చెప్పారు. బుధవారం ఆయన పెబ్బేరు పీహెచ్‌సీని సందర్శించి దవాఖాన పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు సకాలంలో వేయాలని సూచించారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ రోగులకు సేవలందించాలని ఆదేశించారు. దవాఖాన ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విధులుపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీహరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

- ఏడీఏ సక్రియా నాయక్

తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ సక్రియా నాయక్

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 20 : ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఏడీఏ సక్రియా నాయక్ తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ముందుగా ఆయన కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్వయంగా తేమ శాతాన్ని డిజిటల్ మీటర్‌ద్వారా టెస్ట్‌చేశారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాకు రూ.2,320తో పాటు రూ.500 బోనస్ మొత్తం కలిపి రూ.2,820 ఇవ్వనున్నట్లు వివరాలు తెలిపే విధంగా చార్టును రూపొందించాలన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

మాట్లాడుతున్న చైర్మన్ గోవర్ధన్‌సాగర్

వనపర్తి టౌన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ హాజరై మాట్లాడారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నిర్వాహకులు జయరాములు, జీహెచ్‌ఎంలు రమాదేవి, ఉపాధ్యాయులు రంగన్న, రుక్ముద్దీన్, గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, తేజకుమార్, వెంకటేశ్వరమ్మ, చైతన్య, చెన్నయ్య, ఇక్బాల్, ఆంజనేయులు, లోకేశ్, తాజ్ పాల్గొన్నారు.

విద్యార్థినులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నతంగా రాణించాలి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెద్దమందడి, నవంబర్ 20: విద్యార్థినులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది శ్రీవాణి, సలోమి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు సాధికారతపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహ చట్టం 2006, చైల్డ్ లేబర్ యాక్ట్, మాదకద్రవ్యాల వినియోగం, బాలల అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాల ప్రమాదం, సెల్‌ఫోన్ నేరాల ప్రమాదం, సెల్‌ఫోన్ అతి వినియోగం వల్ల యువతకు ఎదురయ్యే సమస్యలు, చిన్న వయసులో వివాహాలు, చదువు మాన్పడం వల్ల పిల్లల భవిష్యత్‌పై పడే ప్రభావం అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ పరివర్తన నుంచి సాయిలీల, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఎస్‌వో, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్రను విజయవంతం చేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల రూరల్, నవంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ఏడాది పూర్తి యిన సందర్భంగా ప్రజా పాలన-విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్7 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. బుధవారం ధరూర్ మండలంలోని మండల కేంద్రం, బూరెడ్డిపల్లి, మార్లబీడులో తాసీల్దార్ మంగమ్మ ఆధ్వర్యంలో కళాకారుల సాంస్కృతిక ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా గురువారం స్థానిక ఫ్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 5గంటలకు ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర స్థాయి కళాకారులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారు.

22న అభిప్రాయాల సేకరణ

గద్వాల అర్బన్, నవంబర్ 20 : సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు ఈనెల 22వ తేదీన మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారని కలెక్టర్ సంతోష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయాలని కోరారు. వ్యక్తులు నమోదిత, నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, అభ్యర్థనలు, సలహాలు, సూచనలను కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని తెలిపారు.

నేడు దివ్యాంగుల క్రీడా పోటీలు

వనపర్తి టౌన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ బుధవారం ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు జూనియర్ 10-17 ఏండ్లు, సీనియర్స్ (18-54 ఏండ్ల) విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. అంధులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, బదిరులకు రన్నింగ్, షాట్‌పుట్, క్యారమ్స్, శారీరక వికలత్వం కలిగిన వారికి షాట్‌పుట్, వీల్‌చైర్, ట్రైసైకిల్, క్యారమ్స్, బుద్ధి మాంద్యత కలిగిన వారికి రన్నింగ్, షాట్‌పుట్, క్యారమ్స్ పోటీలు ఉంటాయన్నారు.

వేసెక్టమిపై అవగాహన కల్పించాలి

గద్వాలటౌన్, నవంబర్ 20 : పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వేసెక్టమిపై ఈనెల 21 నుంచి 27వ తేదీవరకు వైద్య, పారా మెడికల్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప సూచించారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో బుధవారం వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు అర్హులైన పురుషులకు ఉచితంగా ఆపరేషన్ చేస్తామని చెప్పారు. ఎటువంటి కోతకుట్టు లేక